31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 15 అక్టోబర్ 2025 | పేజీలు : 8

## క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- మంథనిలో నిర్వహించిన సంఘటన్ శ్రీజన్ కార్యక్రమానికి హాజరైన ఏఐసీసీ పరిశీలకులు డాక్టర్ జయ్ కుమార్



చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ **అక్టోబర్ 14 :** క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.మంగళవారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని శివ కిరణ్ గార్డెన్స్‌లో నిర్వహించిన

2లో

# మావోయిస్టు పార్టీ చరిత్రలో
# కలవరపడ్డ రోజు!

- పార్టీ చరిత్రలో 60 మంది పార్టీ నాయకులు ఆయుధాలతో ఇద్దరు సీసీ సభ్యులు కలిసి లొంగిపోయారు
- సీపీఐ (మావోయిస్ట్) పొలిట్ బ్యూరో మెంబర్ మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ అభయ్ అలియాస్ సోను లొంగుబాటు







చురకలు, ఛీఫ్ రిపోర్టర్, హైదరాబాద్ : మావోయిస్టు పార్టీ కేంద్ర నాయకత్వం చరిత్ర లో ఒక్క సారి కలవర పడిన దినంగా అక్టోబర్ 14 నిలిచిపోతుంది.కారణం ఆపార్టీ చరిత్రలో 60 మంది పార్టీ నాయకులు ఆయుధాలతో ఇద్దరు సీ సీ న ఖ్యులు కలిసి లొంగిపోయిన సంచలనం చోటుచేసుకుంది.సీపీఐ (మావోయిస్ట్) పొలిట్ బ్యూరో మెంబర్ మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ అభయ్ అలియాస్ సోను ఇవాళ మహారాష్ట్రలోని గడ్చిరోలిలో ఆయుధాలను వదిలిపెట్టి పోలీసుల ఎదుట లొంగిపోయి నట్లుగా మంగళ వారం మీడియా లో వార్తలు వచ్చాయి.మావోయిస్టు పార్టీ మూల సిద్ధాంతంమీద నమ్మకం లేని నాయకులు తుపాకీ సంస్కృతి వీడేందుకు సిద్ధంగా ఉన్నారని రుజువు చేశారు.పార్టీ నాయకులు ఎన్కౌంటర్ లో సీసీ ముఖ్యులు ఓ వైపు నేల కూలుతున్న సమయంలో ముక్కుమిడిగా వనవాసం విడిచి పెట్టి మరీ తుపాకులతో బయటకు వచ్చిన తీరు విప్లవ రాజకీయాలకు షాక్ ఇచ్చింది.ఆయనతో పాటు మరో 60 మావోయిస్టు పార్టీ సభ్యులు కూడా అస్త్ర సన్యాసం చేసినట్లుగా తెలుస్తోంది. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పోలీసులు, భద్రతా బలగాలు నిర్వహిస్తున్న 'ఆపరేషన్ కగార్' ఇప్పటికే తీవ్ర రూపం దాల్చింది. వరుస

-2లో

### పార్టీకి ప్రజలకు మధ్య సమన్వయకర్తగా పనిచేయడమే
## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని ప్రధాన అర్హత

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష నియామక ప్రక్రియలో కార్యకర్తల ప్రజాభిప్రాయ కీలకమైనది
- ఏఐసిసి పరిశీలకులు శ్రీనివాస్ మనే



చురకలు ప్రతినిధి కరీంనగర్ **అక్టోబర్ 14 :** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష నియామక ప్రక్రియలో భాగంగా ఏఐసీసీ పరిశీలకులుగా జిల్లాకు విచ్చేసిన కర్ణాటక రాష్ట్రానికి చెందిన హంగల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీనివాస్ మనె మరియు టిపిసిసి ఉపాధ్యక్షులు శ్రీమతి ఆత్రం సుగుణ, చిట్ల సత్యనారాయణ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, పీసీసీ ప్రధాన కార్యదర్శి రహమతు హుస్సేన్, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు, ఊట్కూరు నరేందర్ రెడ్డి తో కలిసి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పత్రిక విలేకరులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీనివాస్ మనె మాట్లాడుతూ దేశం మొత్తంలో కాంగ్రెస్ పార్టీ నూతన ఒరవడిని సృష్టించింది,కిందిస్థాయి కార్యకర్తల నుండి రాష్ట్ర స్థాయి నాయకత్వం వరకు జిల్లా

2లో

## డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

- విద్యార్థుల ప్రవర్తనను నిత్యం గమనించాలి
- కలెక్టర్ పమేలా సత్పతి




చురకలు ప్రతినిధి కరీంనగర్ **అక్టోబర్ 14 :** యువత, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల నిర్మూలనకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్, ఎక్సైజ్ శాఖ, శిశు సంక్షేమ శాఖ, వైద్య, తదితర శాఖల అధికారులతో జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. మత్తు పదార్థాల వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై పాఠశాలలు, కళాశాలల్లో, బహిరంగ ప్రదేశాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్, ఎక్సైజ్, విద్యాధికారులు కలిసి రోడ్ల పక్కన పాఠశాలలు, పాన్ షాపుల్లో తనిఖీలు చేయాలని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రవర్తనను నిత్యం గమనించాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు సూచించారు. అవగాహన కార్యక్రమాల్లో విద్యార్థులను భాగస్వాములను చేస్తూ మత్తు పదార్థాలతో కలిగే దుష్పరిణామాలపై ఉపన్యాసం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించాలని పేర్కొన్నారు. కరీంనగర్ సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ.. మత్తు పదార్థాల నిర్మూలనకు నిత్యం గస్తీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ,

2లో

## కిషోర బాలికలకు అవగాహన



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 14 :** ఐసిడిఎస్ పోషణ్ మాహ్ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శాఖ,పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మండలంలోని వేంపేట్ గ్రామ హైస్కూల్ లో మంగళవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ షమీమ్ సుల్తానా సమక్షంలో కిశోర బాలికలకు పౌష్టికాహార వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ మేరకు 16వ తేదీ వరకు గ్రామంలోని ప్రతి అంగన్వాడి కేంద్రంలో అబ్ధిదారుల సమక్షంలో అన్ని శాఖల సమన్వయంతో పోషణ్ మాహ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందాని స్వస్త్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ అనే కార్యక్రమం ద్వారా పిల్లలు,మహిళలో పోషణ మరియు ఆరోగ్య ప్రయోజనాలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు జయ,అరుణ, రాజేశ్వరి,గంగాజల కిశోర బాలికలు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 14 :** మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పలు కుటుంబాలను పరామర్శించారు. మంగళవారం మంథని మండలం బిట్టుపల్లి గ్రామంలో నాంపల్లి లాస్మయ్య ఇటివల మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించి,అనారోగ్యంతో బాధపడుతున్న బైరోజు జయలక్ష్మి పరామర్శించి,కాసు అజయ్ ప్రమాదంలో గాయపడగా పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ధర్మారం (గద్దలపల్లి) గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యాల లింగయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,లింగం రాజమల్లు, అక్కపాక గణేష్, తోటపెల్లి కొమురమ్మలు ఇటీవల మరణించగ వారి చిత్రపటానికి పుట్ట మధుకర్ పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు.మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు తగరం శంకర్ లాల్, తదితరులు ఉన్నారు.

## క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి...

**మొదటి పేజీ తరువాయి...**పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఎంపికలో భాగంగా  సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో ఏఐసీసీ పరిశీలకులు డాక్టర్ జయ్ కుమార్, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రామగుండం నియోజకవర్గ శాసన సభ్యులు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రోటోకాల్ చైర్మన్ హర్కర వేణుగోపాల్ రావులు ముఖ్య అతిదులుగా హాజర య్యారు.మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కార్యకర్తల అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని జిల్లా పార్టీ అధ్యక్షులు నియామకం జరుగుతుందని అన్నారు.కాంగ్రెస్ కార్యకర్తలు తమ అభిప్రాయాలను అబ్జర్వర్లకు స్వేచ్ఛగా తెలపవచ్చని కార్యకర్తల కు నాయకులకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలోమంథని,రామ గుండం ,పెద్దపల్లి నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

**మొదటి పేజీ తరువాయి...**ప్రైవేటు హాస్టళ్ళు, ఆర్టీసీ కార్గో, ప్రైవేట్ పార్సిల్ సంస్థలతోపాటు ఆన్లైన్ సంస్థలకు సంబంధించి గోదాములను తనిఖీ చేస్తున్నట్లు వివరించారు. డ్రగ్ డిడక్షన్ కిట్లు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా  మత్తు పదార్థాల  కేసులను వివరించారు. మాదక ద్రవ్యాలు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం నశా ముక్త్ భారత్ అభియాన్ క్యూ ఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమేష్ బాబు, డీడబ్ల్యూఓ సరస్వతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### పార్టీకి ప్రజలకు మధ్య సమన్వయకర్తగా పనిచేయడమే

# జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని ప్రధాన అర్హత

**మొదటి పేజీ తరువాయి...**కాంగ్రెస్ అధ్యక్షుని నామినేటెడ్ పద్ధతిన నియ మించకుండా క్షేత్రస్థాయిలో బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు విభాగాల అధ్యక్షులు ముఖ్య నేతలు పార్టీ కార్యకర్తల అభిప్రాయ సేకరణ చేపట్టి ఎవరిని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని గా నియమిస్తే వారు ప్రజలకు అందు బాటులో ఉంటారో మరియు ప్రజా పాలనలో భాగస్వాములై సమన్వయకర్త గా పనిచేయగలుగుతారో,అలాంటి వారిని ఎన్నుకునే ఉద్దేశంతో ఈ నూతన పద్ధతికి శ్రీకారం చుట్టింది.ఈ నియా మక ప్రక్రియ ఇప్పటివరకు ఐదు రాష్ట్రాలలో విజయవంతం అయింది, ఆరో రాష్ట్రంగా తెలంగాణలో ఈ ప్రక్రియ ప్రారంభించడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో కూడా 22 మంది ఏఐసీసీ పరిశీలకులు మరియు పిసిసి పరిశీలకులతో పాటు దేశం మొత్తంలో కాంగ్రెస్ పార్టీ నూతన ఒరవడిని సృష్టించింది,  కిందిస్థాయి కార్యకర్తల నుండి రాష్ట్ర స్థాయి నాయకత్వం వరకు జిల్లా కాంగ్రెస్  అధ్యక్షుని నామినేటెడ్ పద్ధతిన నియమించకుండా క్షేత్రస్థాయి లో బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు విభాగాల అధ్యక్షులు ముఖ్య నేతలు పార్టీ కార్యకర్తల అభిప్రాయ సేకరణ చేపట్టి ఎవరిని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమిస్తే వారు ప్రజలకు అందుబాటులో ఉంటారో మరియు ప్రజా పాలనలో భాగస్వాములై సమన్వయకర్తగా పనిచేయగలుగుతారో, అలాంటి వారిని ఎన్నుకునే ఉద్దేశంతో ఈ నూతన పద్ధతికి శ్రీకారం చుట్టింది. ఈ నియామక ప్రక్రియ ఇప్పటివరకు ఐదు రాష్ట్రాలలో విజయవంతం అయింది, ఆరో రాష్ట్రంగా తెలంగాణలో ఈ ప్రక్రియ ప్రారంభించడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో కూడా 22 మంది ఏఐసీసీ పరిశీలకులు మరియు పిసిసి పరిశీలకులతో రాష్ట్రవ్యాప్తంగా నూతన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నియామక ప్రక్రియ కొనసాగుతున్నది, అందులో భాగంగా ఈరోజు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఈ సమావే శం ఏర్పాటు చేయడం జరిగింది జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఆశిస్తూ ఎవరైనా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది ప్రజా అభిప్రాయ సేకరణ ముగిసిన తర్వాత ఆ నివేదికను పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏఐసిసి అధ్యక్షులు శ్రీ మల్లికార్జున ఖర్గేకి సోనియాగాంధీ కి రాహుల్ గాంధీ కి ఇతర ముఖ్య నేతలకు అందజేయడం జరుగుతుంది అని అన్నారు.ఈ విలేకరుల సమావేశం లో పిసిసి కోఆర్డినేటర్ మ్యాడం బాలకృష్ణ, నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, ఎండి తాజ్, పులి ఆంజనేయులు గౌడ్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి,శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, మదుపు మోహన్, పత్తి మధు, పురం రాజేశం, పత్తి కృష్ణారెడ్డి, ముస్తాక్,అబ్దుల్ రహమాన్, తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు పార్టీ చరిత్రలో...

**మొదటి పేజీ తరువావయి....** ఎన్‌కౌం టర్లలో వందల కొద్దీ మావోయిస్టులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ నేపథ్యం లోనే ఇటీవల మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ అభయ్ తాము ఆయు ధాలు వదిలి పెట్టేందుకు సిద్ధమని ప్రతి కా ప్రకటన చేశారు. నెల రోజులుగా జరుగుతున్న పరిణామాలను గమనించిన తర్వాత కూడా ఆయన నిర్ణయానికి ఛత్తీస్‌గఢ్‌తో సహా దేశంలోని ఇతర మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని కేడర్లు కూడా మద్దతు తెలిపాయి. దీంతో ఇవాళ మల్లోజుల వేణుగోపాల్ రావు మహారాష్ట్రలోని గడ్చిరోలిలో పోలీసుల ఎదుట ఆయుధాలను వదిలేసి లొంగిపోయారు. అయితే మల్లోజుల సహా పలువురు మావోయిస్టులు ఆయనను అనుసరిస్తూ వచ్చారు. ఈ క్రమంలో మహారాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి ఫడ్నవిస్ సమక్షంలో లొంగుబా టు చూపించే ప్రయత్నాలు ప్రారంభిం చారు.రేపు ఉదయం లేదా సాయంత్రం ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించి మావోయి స్టుల సరాండార్ ను చూపించే అవకాశం ఉంది. మల్లోజుల వేణుగోపాల్ తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లా పెద్దపల్లిలో నజన్మించారు. అన్న మల్లోజుల కోటేశ్వర రావు (కిషన్‌జీ)ను విప్లవ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని మావోయిస్టు పార్టీలో చేరి అత్యంత కీలక వ్యవహరించారు. 2011 నవంబరు 24న బెంగాల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో అన్న మల్లోజుల కోటేశ్వర రావు అలియాస్ కిషన్‌జీ మృతి చెందారు. తదనంతర పరిణామాల నేపథ్యంలో మావోయిస్ట్ కమాండర్ అయిన మల్లోజుల వేణుగోపాల్ భార్య తారాక్క కూడా మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట లొంగిపోయారు. ఆమె గడ్చిరోలి రీజియన్‌లో మోస్ట్ వాంటెడ్ నక్సల్స్ లిస్టులో కూడా ఉన్నారు.

**పార్టీలో మల్లోజుల ప్రస్థానం ఇలా..**

కామ్రేడ్ మల్లోజుల వేణుగోపాల్ పూర్వ పీపుల్స్‌వార్ గ్రూపులో భూపతి, సోనూ, మాస్టర్, అభయ్ వంటి పేర్లతో పని చేశారు. అదేవిధంగా మావోయిస్టు పార్టీలో చేరాక మహారాష్ట్రలోని గడ్చిరోలి ప్రాంతంలో దండకారణ్య ప్రత్యేక జోనల్ కమిటీకి అధిపతిగా ఉన్నారు. దక్షిణ భారత దేశంలోని పశ్చిమ కనుమలకు రెండు వైపులా, కేరళలోని గోవా నుంచి ఇడుక్కి వరకు ఉన్న గెరిల్లా జోన్‌ను నెలకొల్పడంలో కీలక పాత్ర పోషించారు. పార్టీలో చెరుకూరి రాజ్‌కుమార్ (ఆజాద్) మరణం తరువాత ఆయన సీపీఐ (మావోయిస్టు) పార్టీకి అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. అతను పార్టీలో ప్రచురణల విభాగంలో నిర్వహణ బాధ్యతలను స్వీకరించారు. ఏప్రిల్ 2010 దంతెవాడ ఘటనలో 76 మంది సెంట్రల్ రిజర్వ్ పోలీసు ఫోర్సు కు చెందిన పోలీసుల మరణానికి వెనుక మల్లోజుల హస్తం ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలు అనుమానిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులు మల్లోజులపై భారీ ఎత్తున రివార్డులు ప్రకటించారు. మల్లోజుల కోటేశ్వర రావు అలియాస్ కిషన్‌జీ మరణం తరువాత వేణుగోపాల్ రావు పశ్చిమ బెంగాల్‌లో ఆపరేషన్ గ్రీన్ హంట్‌కు వ్యతిరేకంగా జరిగిన 'లాల్‌గఢ్ 'ఉద్యమానికి నాయకుడిగా నియమితులయ్యారు.

# "దృష్టి లేనివారిని కాదు.. దృష్టి లేని సమాజాన్ని మార్చుకుందాం"

ప్రపంచ మానవ సమాజం యొక్క నైతికత, మానవత, సాంస్కృతిక విలువలు ఏ స్థాయిలో ఉన్నాయో అంచనా వేసేది సమాజం దివ్యాంగుల పట్ల చూపించే దృక్పథం ద్వారానే. చూపు లేని వారికి దిశ చూపించే, చీకటిలో వెలుగులు నింపే మనసు కలిగి ఉండడం మానవ సమాజం యొక్క పరిపక్వతకు గుర్తు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 15వ తేదీని ప్రపంచ వ్యాప్తంగా "అంతర్జాతీయ అంధుల ఆసరా దినం"గా జరుపుకోవడం కూడా ఈ సార్ధకమైన అవగాహనకు ప్రతీక. ఈ దినం కేవలం దృష్టి లేనివారిని స్మరించుకునే కార్యక్రమం మాత్రమే కాదు, సమాజం తన ఆలోచనా దిశను పరిశీలించుకునే ఆత్మ పరిశీలన దినం కూడా. దృష్టి లోప వ్యక్తుల పట్ల అవగాహన, గౌరవం, సమాన హక్కులు కల్పించే కట్టుబాటు మనందరిలో పెరగడం దీని ప్రధాన ఉద్దేశం.ఈ దినం పుట్టుకకు ప్రేరణగా నిలిచినది ఫ్రాన్స్‌కు చెందిన అంధ విద్యావేత్త లూయీ బ్రెయిల్. 1809లో జన్మించిన అతను బాల్యంలో జరిగిన ప్రమాదం వల్ల చూపును కోల్పోయినా, తన జీవితాన్ని చీకటిలో గడపలేదుబీ ఇతరులకు వెలుగు పంచే మార్గం సృష్టించాడు. 1824లో ఆయన రూపొందించిన "బ్రెయిల్ లిపి" ప్రపంచ వ్యాప్తంగా అంధుల విద్యకు కొత్త యుగాన్ని తెచ్చింది. ఈ లిపి ద్వారా అంధులు చదవడం, రాయడం, ఆలోచించడం, సృజన చేయడం సాధ్యమైంది. మానవ జాతికి ఆయన చేసిన ఈ విశిష్ట కృషిని స్మరించేందుకు అక్టోబర్ 15ను అంతర్జాతీయ అంధుల దినంగా గుర్తించారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా నివేదికల ప్రకారం, 4.3 కోట్ల మంది పూర్తిగా దృష్టి కోల్పోయినవారు, మరో 29 కోట్ల మంది కొంతమేర దృష్టి లోపంతో బాధ పడుతున్న వారు ఉన్నారు. వీరిలో 80 శాతం మంది అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే నివసిస్తున్నారు. భారతదేశంలో దృష్టి లోపితుల సంఖ్య సుమారు 1.2 కోట్లకు పైగాగా నమోదైంది. వీరిలో సగానికి పైగా మంది పేదరికం, పోషకాహార లోపం, కంటి సంరక్షణలో నిర్లక్ష్యం, సమయానికి చికిత్స లభించకపోవడం వల్లే చూపును కోల్పోయారు. అంధత్వం అనేది కేవలం శారీరక లోపం కాదుబీ అది సామాజిక, ఆర్థిక వెనుకబాటు తనానికి ప్రతిబింబం. కాబట్టి సమాజం దీనిని కరుణతో కాదు, బాధ్యతతో చూడాలి.దృష్టి లేని వ్యక్తికి తెల్ల బాస్టన్ అనేది కేవలం దారితప్పకుండా నడిపే పరికరం మాత్రమే కాదుబీ అది ఆత్మగౌరవానికి, స్వాతంత్ర్యానికి, సమాజంలో తన స్థానాన్ని నిరూపించుకునే గుర్తుకి చిహ్నం. అందుకే ఈ దినాన్ని "వైట్ కేన్ సేఫ్టీ డే"గా కూడా పిలుస్తారు. ఆ తెల్ల కర్రలో అంధుల ఆత్మవిశ్వాసం దాగి ఉందిబీ దానిని గౌరవించడం అంటే వారి వ్యక్తిత్వాన్ని గౌరవించడం. స్వాతంత్ర్యం తర్వాత అంధుల విద్య, ఉపాధి, పునరావాసం కోసం ఎన్నో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

# వరిలో సస్య రక్షణ చర్యలు చేపట్టాలి

**-ఇబ్రహింపట్నం వ్యవసాయ శాఖ అదికారి అకు రాజ్ కుమార్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఆక్టోబర్ (14) :** వరిలో సస్య రక్షణ చర్యలు చేపట్టాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం వ్యవసాయ శాఖ అదికారి అకు రాజ్ కుమార్ అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ పరిశీలిచారు. ఆలస్యంగా నాట్లు వేసుకున్న పొలాలలో ప్రస్తుతం ఎండు తెగులు గమనించి. నివారణ కోసం ప్లాంటోమైసిన్ ప్లస్ కాపర్ ఆక్సీ క్లోరైడ్ అనే మందుని 500 గ్రాములు ఎకరానికి పిచికారీ చేసికోవాలని, అదేవిధంగా తరువాత పలుపొసుకునే దశలో కనిపించె కంకి నల్లి , కాటుక తెగులు నివారణకు స్పైరోమేసిఫ్ 200ఎం ఎల్ం ప్రొపైకానాజోలు 100 ఎం ఎల్ ఎకరానికి పిచికారీ చేసుకోవాలనీ ఎఓ సుచనలు చేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ శాఖ అదికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి సెమినార్‌కు ఎంపిక



**చురకలు విలేకరి, రాయికల్, అక్టోబర్ 14 :** తెలంగాణ రాష్ట్ర పరిశోధన శిక్షణ సంస్థ "విద్యార్థుల యొక్క విద్యాపరమైన అభివృద్ధిలో కౌన్సెలింగ్ యొక్క పాత్ర" అనే అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా పరిశోధన పత్రాలు ఆహ్వానించారు. కాగా రాయికల్ మండలంలోని కుమ్మరి పల్లె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కడకుంట్ల అభయ్ రాజ్ "విద్యార్థులలో ఉత్తమ ప్రవర్తనా మార్పులను పెంపొందించుట" అనే అంశంపై రూపొందించిన పరిశోధన పత్రం " ఒత్తిడి నుండి విజయం వైపు - సమస్యల నుండి పరిష్కారాల వైపు" ఎంపిక అయింది. ఈ నెల 15 వ తేదీన హైదరాబాద్ లో నిర్వహించే సెమినార్ లో అభయ్ రాజ్ తన పరిశోధన పత్రం ప్రదర్శించనున్నట్లు మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మంగళవారం తెలిపారు. అభయ్ రాజ్ రూపొందించిన పరిశోధన పత్రాలు రాష్ట్రస్థాయి సెమినార్ కు ఎంపిక కాగా ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను జిల్లా విద్యాధికారి రాము, సెక్టోరియల్ అధికారులు సత్యనారాయణ, రాజేష్, మహేష్, పీఆర్ టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్, కుంబాల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు అమర్ నాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆనందరావు, మండల అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు దేవలక్ష్మి, ఉపాధ్యాయులు హరికృష్ణ,వినోద్,తదితరులు అభినందించారు.

## గొల్లపల్లిలో కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ



**చురకలు విలేకరి, గొల్లపల్లి, అక్టోబర్ 14 :** గొల్లపల్లి మండల కేంద్రంలో మంగళవారం బిఆర్ఎస్ సర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ బాకీ కార్డులను గ్రామస్తుల కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు గొస్కుల జలంధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలు,420 హామీలు ఆబద్దనుని,కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,మాజీ ప్రజాప్రతినిదులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిసి బంద్‌ను విజయవంతం చేయాలి

**చురకలు విలేకరి, గొల్లపల్లి, అక్టోబర్ 14 :** ఈనెల 18న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బీసీ కుల సంఘాలు బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో గొల్లపల్లి మండలంలో బంద్ ను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి ఓరుగంటి భార్గవరావు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వ్యాపారాలు పాఠశాలలు కాలేజీలు బంద్ జరపాలని సూచించారు. అలాగే మొదటిసారిగా అన్ని కుల సంఘాలు ఎక్కతాటిపైకి వచ్చి బీసీ రిజర్వేషన్ సాధించేవరకు ఉద్యమాన్ని తీసుకెళ్లాలని పేర్కొన్నారు.

**జ్ఞానోదయలో అలంరించిన**

# స్వాగతోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,అక్టోబర్ 14 :** మెట్‌పల్లి పట్టణంలోని మనోహర్ గార్డెన్లో జ్ఞానోదయ డిగ్రీ అండ్ పిజి కళాశాల స్వాగతోత్సవ వేడుకలు మంగళవారం. ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మెట్పల్లి ఆర్డివో నక్క శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను ఏర్పర్చుకొని లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని సూచించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ సమయ పాలనతో చదువుతూ సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతి కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకట్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ రాజ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడిని సన్మానించిన మాజీ ఎంపీపీ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఆక్టోబర్ (14) :** ఇటీవల టియుడబ్ల్యూజే ఐజేయు జగిత్యాల జిల్లా ఎన్నికలు జరిగాయి. అందులో జిల్లా అధ్యక్షునిగా చీటీ శ్రీనివాస్ ఎన్నికై కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కాగా రెండు రోజుల క్రితం వారు ఏర్పాటు చేసుకున్న సమావేశంలో ఇబ్రహీంపట్నం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఉన్న తిమ్మాపూర్ గ్రామానికి చెందిన లోక రమణారెడ్డిని తన కార్యవర్గంలో జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమకంపట్ల మంగళవారం ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ ఆయన నివాసంలో లోక రమణారెడ్డిని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాస మురళి, దేశబోయిని మల్లేష్,రాజేశుని నారాయణ,రాజేషుని రాజ్‌కుమార్,బోద వెంకటేష్ సచిన్ పాల్గొన్నారు.

## డిజిటల్ లావాదేవీలను సద్వినియోగం చేసుకోవాలి

**-రాయికల్ మున్సిపల్ కమిషనర్ మనోహర్**



**చురకలు విలేకరి,రాయికల్,అక్టోబర్ 14 :** తపాల శాఖ ఆధ్వర్యంలో స్ట్రీట్ వెండర్లకు అందించే డిజిటల్ లావాదేవీల సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలో (మెప్మా) పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ లబ్ధిదారులు స్ట్రీట్ వెండర్లకు పోస్టాఫీస్ ఆధ్వర్యంలో డిజిటల్ లావాదేవీల సౌలభ్యం కోసం స్కానర్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిజిటల్ పద్ధతులు అవలంబించడం వల్ల వ్యాపారంలో పారదర్శకతతో పాటు ఆర్థిక లావాదేవీలలో సౌకర్యం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా టి.ఎం.సి శరణ్య, పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారిని కళ్యాణి,ఆర్పీలు,స్థానిక స్ట్రీట్ వెండర్లు పాల్గొన్నారు.

## పట్టణంలో కుక్కల నివారణకు చర్యలు చేపట్టాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 14 :** జగిత్యాల పట్టణంలోని ఆయా వార్డుల్లో కుక్కల నివారణకు చర్యలు చేపట్టాలని కోరుతూ మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ మంగళవారం జిల్లా కలెక్టర్ కు లేఖ రాశారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో కుక్కల బెడద ఎక్కువైందని, దీంతో పిల్లలు,పెద్దలు భయాందోళన కు గురవుతున్నారన్నారు. మున్సిపల్ కౌన్సిల్ ఉన్నప్పుడు పట్టణంలోని ప్రతి కుక్కకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయాలని, దానికి అయ్యే ఖర్చుకు మున్సిపల్లో తీర్మాణించి ఆమోదం పొందారన్నారు. ఇటీవలే సుప్రీంకోర్టు కుక్కల నిర్మలన తప్పనిసరి అని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసిందని, ఈ మధ్య కాలంలో రేబిస్ సోకి చాలా మంది మృత్యువాత పడుతున్నారని, ప్రజల ఆరోగ్యం దృష్ట్యా కుక్కల నివారణకు చర్యలు చేపట్టాలని లేఖలో పేర్కొన్నారు.

# సమతులాహారంతో సర్వరోగాలు దరిచేరవు

**-కోరుట్ల ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అలవాల భారతి**

**చురకలు విలేకరి, కోరుట్ల అక్టోబర్ 14 :** మహిళలు, గర్భిణులు, కిశోర బాలికలు, చిన్నారులకు పోషకాలతో కూడిన సమతులాహారం అందిస్తే భవిష్యత్తులో రోగాలు దరిచేరవని కోరుట్ల ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అలవాల భారతి తెలిపారు.పోషణ్ మాసోత్సవం భాగంగా మంగళవారం పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సంపూర్ణ ఆరోగ్య సంరక్షణపై



మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అలవాల భారతి మాట్లాడుతూ, పోషకాహార లోపం వల్ల కలిగే అనర్థాలపై క్షేత్రస్థాయిలో ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నామని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల ఎత్తు, బరువు నమోదు చేసి, సప్లిమెంటరీ పోషకాహార కార్యక్రమం ద్వారా తగిన మార్గదర్శకాలు అందజేస్తున్నామని తెలిపారు.కిశోర బాలికలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించి,పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అంగన్‌వాడీ టీచర్లు పోషకాహార వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు.అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లభించే ప్రయోజనాలను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, మహిళలు, గర్భిణులు, కిశోర బాలికలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ

**చురకలు విలేకరి, కోరుట్ల, అక్టోబర్ 14 :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోరుట్లలో న్యూ ఢిల్లీకి చెందిన సుల్తాన్ చాంద్ ట్రస్ట్ వారు రూ.3,87,494 విలువ గల 954 పుస్తకాలను ఉచితంగా అందించారు.ఈ సందర్భం గా కళాశాల ప్రిన్సిపాల్ నడికట్ల సందీప్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ విలువైన పుస్తకాల సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థానం సాధించాలి అని ఆకాంక్షించారు.కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్,కెమిస్ట్రీ,హిందీ, జియాలజీ,



జియోగ్రఫీ, పర్యావరణ శాస్త్రం వంటి విభాగాలకు సంబంధించిన పుస్తకాలను ట్రస్ట్ అందజేసింది. ఆర్థికంగా బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ పుస్తకాలను సమకూర్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుల్తాన్ చాంద్ ట్రస్ట్ చైర్మన్ జీ.డి. చౌధరి, ట్రస్టీ సభ్యుడు పీ.ఎన్. శ్రీకాంత్ లకు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఇన్‌చార్జ్ లైబ్రేరియన్ డాక్టర్ ఈ.రాజకుమార్, అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది, అల్యూమినీ అసోసియేషన్, సి.పి.డి.సి సభ్యులు, ఎస్.ఆర్.ఆర్ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ బూర్ల నరేష్, అలాగే విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### డిజిటల్ లిటరసి శిక్షణ కార్యక్రమాన్ని

# సందర్శించిన జిల్లా విద్యాధికారి కె. రాము

**చురకలు ప్రతినిధి, కోరుట్ల, అక్టోబర్ 14 :** కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో మంగళవారం రోజు నిర్వహించిన డిజిటల్ లిటరసి శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా విద్యాధికారి కె. రాము సందర్శించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల, భీమారం, మేడిపల్లి, కథలాపూర్ మండలాల ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మూడు రోజులపాటు నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని





పరిశీలించిన సందర్భంగా డీఈఓ కె. రాము మాట్లాడుతూ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు తప్పనిసరిగా విద్యార్థుల్లో కోడింగ్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై పట్టు సాధించే విధంగా బోధనా ప్రణాళికలు రూపొందించాలి.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి కంప్యూటర్ లిటరసి పై అవగాహన కలిగి ఉండేలా ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలి,"అని సూచించారు. ప్రతి విద్యార్థి పురోగతిపై ఉపాధ్యాయులు ప్రత్యేకమైన చొరవ చూపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి కె. రాజేష్, కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేశం, ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారి మధు, ప్రధానోపాధ్యాయులు వి. గంగాధర్, రిసోర్స్ పర్సన్స్ కె. రాజ్ కుమార్, సి. హెచ్. నాగరాజు, సంతోష్, సి.ఆర్.పి లు పి. గంగాధర్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## బిసి బంద్‌ను విజయవంతం చేయాలి



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,అక్టోబర్ 14 :** బిసి రిజర్వేషన్ల అమలుకై ఈనెల 18న బిసి తలపెట్టిన బంద్ ను విజయవంతం చేయాలని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి బొమ్మల శంకర్లు అన్నారు. మంగళవారం పట్టణంలో మెట్పల్లి డివిజన్ బిసి సంక్షేమ సంఘ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు దేవేందర్ ఆధ్వర్యంలో పలు సంఘాల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు పెద్దపీట వేయాలనే ఉద్దేశ్యంతో జీవో 9ని జారీ చేసి 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికి కృషి చేసిందని,జివోపై కొందరు హైకోర్టుకు వెళ్లి స్టే తీసుక వచ్చారన్నారు. ఈనెల 18న బిసిల హక్కుల పరిరక్షణకు తలపెట్టిన తెలంగాణ బంద్ను ప్రతి ఒక్క బిసి వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో నాయకులు మున్నూరు కాపు సంఘం కోల రాజేందర్,బెస్త సంఘం నాయకులు పల్లికొండ ప్రవీణ్, ముదిరాజ్ సంఘం జంగిటి శ్రీధర్,నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు రాజారావు, రాజశేఖర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన సదస్సు



**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 14 :** జగిత్యాల పట్టణంలోని థరూర్ క్యాంపు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌ఏడీ ప్రాజెక్టు ఆఫీసర్ డా. అర్చన, సైకియాట్రిస్ట్ డా. డింపులు మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడి లేకుండా చదువుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాళ్ల అమర్నాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీలత, గంగయ్య, షబానా, పవన్, ప్రభాకర్, షకీల్, ప్రవీణ్, అనూజ, మనోహర్, కిరణ్ పాల్గొన్నారు.

## ఏఎంసి కార్యదర్శికి సన్మానం



**చురకలు విలేకరి,జగిత్యాల,అక్టోబర్ 14 :** ఉన్నత శ్రేణి మార్కెట్ కార్యదర్శి డి. పృథ్వి రాజ్ కు తెలంగాణ పెన్షనర్స్, వ్యవసాయ మార్కెట్ ఉద్యోగుల జిల్లా సంఘాల ఆధ్వర్యంలో సన్మానం చేసీ వారి సేవలను కొనియాడారు.. మంగళవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో జరిగిన ఈ పదవీ విరమణ కార్యక్రమంలో పృథ్వి రాజ్, పద్మజ దంపతులను శాలువాలతో,మెమంటోలతో సన్మానించారు.ఈ సమావేశంలో సభాధ్యక్షులుగా పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, మార్కెట్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు హమీద్, జిల్లా కార్యదర్శి పి. రమణ, పెన్షనర్స్ జిల్లా కార్యదర్శి పి. హన్మంత్ రెడ్డి, సీనియర్ సిటిజెన్స్ జిల్లా కార్యదర్శి గౌరీశెట్టి విశ్వనాథము,ఉపాధ్యక్షులు వి.ప్రకాష్ రావు,ఎం.డి.యా కూబ్, విఠల్, మార్కెట్ ఉద్యోగులు, పెన్షనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు సురక్షితంగా, విద్యావంతులుగా ఎదగాలి

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్ పర్సన్ జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి.బి. పుష్పలత**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆక్టోబర్ 14 :** బాలికలు సురక్షితంగా, విద్యావంతులుగా మరియు స్వయం సమర్థులుగా ఎదగడానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్ పర్సన్ జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి.బి. పుష్పలత(FAC) గారు అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రం లోని కుసుమరామయ్య జడ్పీహెచ్ఎస్‌లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఇంటర్నేషనల్ డే ఆఫ్ ది గర్ల్ చైల్డ్ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్ పర్సన్ జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి .బి.పుష్పలత(FAC) గారు మాట్లాడుతూ ప్రతి బాలికా గౌరవంగా జీవించే హక్కు కలిగి ఉందని తెలిపారు. చట్టాలపై ప్రతి మహిళ అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన మరియు చిత్ర లేఖనం పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ గారు మాట్లాడుతూ ఈ



బహుమతులు జాతీయ లీగల్ సర్వీసెస్ అథారిటీ మరియు తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ యొక్క AEGIS కింద స్పాన్సర్ చేయబడి తీసుకోబడ్డా యని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ ఎస్ఐ వినీత రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ మోతిలాల్, శ్రీ.ఎ.వేణు న్యాయవాది, శ్రీ.జి.ఆంజనేయులు న్యాయవాది మరియు శ్రీ.సిహెచ్.భాస్కర్, లోక్ అదాలత్ సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**చురకలు క్రైమ్ ప్రతినిధి, కరీంనగర్,అక్టోబరు 14 :**

మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఐదు ట్రాక్టర్‌లను కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నట్లు సిఐ నిరంజనరెడ్డి తెలిపారు.ఆయన తెలిసిన వివరాల ప్రకారం సోమవారం సాయంత్రం మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న అయిదు ట్రాక్టర్లు ని పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందనీ, గొల్లపల్లి గ్రామానికి చెందిన కొత్తూరి రాజ్ కుమార్,కొత్తూరి కొమురయ్య, కొత్తూరి సంపత్,కొత్తూరి అరవింద్,ఏలవేణి వేణు అనువారు తమ ట్రాక్టర్ మరియు ట్రైలర్ల నందు అక్రమంగా ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా రవాణా



చేస్తుండగా తీగలగుట్టపల్లిలోని రైల్వే గేట్ వద్ద తమ పోలీసులు పట్టుకున్నారు.ఏలవేణి వేణు తప్పించుకొనగా కేసు నమోదు చేసి ఎం.ఆర్.ఓ ముందు బైండ్ ఓవర్ చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్ట్‌కు పంపనైనది.ఈ సందర్భముగా కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఇకపై ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కేసు పెట్టడమే కాకుండా వారిని తహసీల్దార్ ముందు మరోసారి చట్ట వ్యతిరేక చర్య చేపట్టకుండా బైండ్ ఓవర్ చేయడంతో పాటు,ఇదివరకు ఇసుక అక్రమ రవాణా చేసినట్లయితే అట్టి వాహనమును సీజ్ చేయుటకు గాను గౌరవ కోర్ట్ వారికీ లెటర్ కూడా పంపడం జరుగుతుందని సిఐ తెలిపారు.




# మంజూరైన పనులు అధికారులు వేగవంతం చేయాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబరు14 :** ఇటీవల మంజూరైన గోదావరి పై బ్రిడ్జి మరియు రింగ్ రోడ్డు పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు.మంథని క్యాంప్ కార్యాలయంలో ఆర్ అండ్ బి మరియు రెవెన్యూ అధికారులతో రివ్యూ మంత్రి శ్రీధర్ బాబు మంగళవారం నిర్వహించారు.మంథని పట్టణంలోని మంథని గోదావరి బ్రిడ్జి పనులను మరియు శ్రీపాద రింగ్ రోడ్డు పనులను సంబంధించి ఆర్ అండ్ బి, రెవెన్యూ అధికారులను, కంపెనీ ప్రతినిధులను మంత్రి క్యాంప్ కార్యాలయంలో రివ్యూ నిర్వహించడం జరిగింది.గోదావరి బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని, శ్రీపాద రింగ్ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించి వేగవంతం చేయాలని అధికారులను, బ్రిడ్జ్ మరియు రోడ్డు కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. 4.50 కోట్లతో మంజూరైన ఆర్ అండ్ బి అతిథిగృహానికి స్థల సేకరణ చేయాలని,వెంటనే పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.మంథని మున్సిపాలిటీలో 10కోట్లతో మంజూరైన అన్ని కులాలకు సంబంధించిన కమ్యూనిటీ హాల్స్‌కు స్థలంలేని వాటికి వెంటనే ప్రభుత్వ ఖాళీ స్థలాలను గుర్తించి వారికి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి పనులు చేసుకోవడానికి అందజేయాలని రెవెన్యూ అధికారులకు తెలిపారు.మంథనిలో హమాలీ సంఘం మరియు ఆటో నడుపుకుని ఆటో కార్మికులకు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి వారికి ఇంటి నిర్మాణం చేసుకునే విధంగా ఖాళీ స్థలాలను గుర్తించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బిఈఈ,రెవెన్యూ డివిజన్ అధికారి తాసిల్దార్ జేఈ, కంపెనీ ప్రతినిధులు, పాల్గొన్నారు

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నేతృత్వంలో సిపిఆర్‌పై అవగాహన




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 14 :** ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో-ఎడ్యుకేషన్) సిరిసిల్లలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నేతృత్వంలో సిపిఆర్ పై అవగాహన ఈరోజు ఎన్ఎస్ఎస్,(NSS )ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ నేతృత్వంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో కళాశాల ప్రిన్సిపాల్ విజయ రఘునందన్ అధ్యక్షతన కళాశాల విద్యార్థిని విద్యార్థులకు సిపిఆర్ పై డాక్టర్ నాగార్జున గారు శిక్షణ ఇవ్వడం జరిగింది. సిపిఆర్ గుండె పోయినప్పుడు లేదా వ్యక్తి యొక్క శ్వాస ఆగిపోయినప్పుడు చేసే అత్యవసర చికిత్స. సి పి ఆర్ చేసే విధానం వ్యక్తి స్థితిని పరిశీలించడం, సహాయం కోరడం,శ్వాసను పరిశీలించడం,శ్వాస అయిపోయినప్పుడు గుండపై నొక్కే విధానం- చాతి మధ్య భాగంలో రెండు చేతులతో బలంగా నొక్కడం నిమిషానికి 120 సార్లు, రెండు అంగుళాల వరకు చాతిని నొక్కడం తరువాత ఉపశ్వాస ప్రతి 30 సెకండ్లకు 2 సార్లు ఇవ్వడం, చాతి పైకి ఎగిరితే సరైన శ్వాస అందుతుందని అనుకోవాలని శిక్షణ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సామల వివేకానంద్ కళాశాల లెక్చరర్స్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏసీబీ అధికారుల మెరుపుదాడిలో పట్టుబడిన అవినీతి సర్వేయర్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆక్టోబర్ 14 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మెరుపుదాడి చేసి ఓ అవినీతి సర్వేయర్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. సిరిసిల్లలో పనిచేస్తున్న సర్వేయర్ వేణు, ఓ బాధితుడి నుండి 20 వేల రూపాయల లంచం తీసుకుంటుండగా మంగళవారం ఏసీబీ వలలో చిక్కారు.చిన్న బోనాలలో మూడు ఎకరాల భూమికి సంబంధించిన సర్వే పూర్తి చేయడానికి సర్వేయర్ వేణు, బాధితుడిని లంచం డిమాండ్ చేశాడు. మొదటగా 10 వేలు తీసుకున్న వేణు, సర్వే పూర్తయిన తర్వాత మరో 20 వేలు తీసుకున్న సర్వేయర్ వేణు. దీంతో విసిగిపోయిన బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఏసీబీ అధికారులు పక్కా వ్యూహంతో రంగంలోకి దిగారు. బాధితుడు సర్వేయర్ వేణుకు 20 వేలు లంచం ఇస్తుండగా, ఏసీబీ అధికారులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

## నూతన నియామకం



**చురకలు విలేకరి, జగిత్యాల,అక్టోబర్ 14 :** జగిత్యాలకు చెందిన సయ్యద్ జహంగీర్ సమాచార హక్కు చట్టం సాధన కమిటి జగిత్యాల నియోజకవర్గ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామంలో సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామున్నారు.తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు తెలిపారు.

# “ఆరోగ్య మహిళ” పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి





**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 14 :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో “ఆరోగ్య మహిళ” కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్న ఉచిత వైద్య పరీక్షలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.నగరంలోని సప్తగిరి కాలనీ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని పరిశీలించారు.ఆరోగ్య మహిళ పరీక్షలు చేయించుకుంటున్న మహిళలతో మాట్లాడి ఉచిత పరీక్షల గురించి మరింత మందికి తెలియజేయాలన్నారు. ఆరోగ్య మహిళ పరీక్షల రికార్డు పరిశీలించారు. రక్తపోటు, షుగర్ వ్యాధిగ్రస్తుల వివరాలను పక్కాగా నమోదు చేసి వారికి ప్రతి నెలా మందులు అందజేయాలనీ అన్నారు. ప్రయివేటు స్టోర్స్ లభించే అన్ని మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందజేస్తారనే విషయం ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో రీస్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు. గర్భిణీలకు సిజేరియన్ కాన్పు వల్ల కలిగే సమస్యలను వివరించి సాధారణ డెలివరీలకు ప్రోత్సహించాలన్నారు.గర్భిణీలకు క్రమం తప్పకుండా బరువు తూస్తూ హేమోగ్లోబిన్ పరీక్ష చేయాలన్నారు. హెచ్ బి తక్కువ ఉన్న మహిళలకు ఐరన్ మాత్రలు అందజేయడంతో పాటు పోషకాహారం సూచించాలని తెలిపారు. అనంతరం ఆరోగ్య మహిళ పరీక్షల్లో భాగంగా ఈ ఆరోగ్య కేంద్రం ఆవరణ లో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ వాహనంలో 2డి ఎకో, ఎక్సరే, మమ్మోగ్రఫి పరీక్షల తీరును కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వైద్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సనా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అపోహలు వీడండి.. నేత్రదానంకు ముందుకు రండీ

**- నేత్రదాత కీర్తిశేషులు డాక్టర్ బండి మల్లయ్య సంస్మరణలో వక్తల పిలుపు**
**- కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ అభినందన పత్రం**
**-కమాన్ పూర్ లైన్స్ క్లబ్ ఆర్థిక చేయూత**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 14 :** అపోహలు, అనుమానాలు వీడి మరణానంతరం నేత్రదానం చేసి, ఇద్దరికి చూపును ప్రసాధించడానికి అందరూ ముందుకు రావాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి పిలుపునిచ్చారు. వర్తక సంఘం అధ్యక్షులు బెల్లంకొండ విజేందర్ రెడ్డి డాక్టర్ గా మల్లయ్య చేసిన సేవలను కొనియాడారు ఎనిమిదవ కాలనీలో నివసించే బండి మల్లయ్య ఇటీవల మృతి చెందగా. కుటుంబ సభ్యులు మల్లయ్య నేత్రాలను దానం చేసి ఇద్దరికి వెలుగులు ప్రసాదించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మృతుని నివాసంలో కమాన్పూర్ లైన్స్ క్లబ్ సదా శయ పౌండేషన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి నేత్రదాతకు నివాళు లర్పించారు. కమాన్పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి కుటుంబానికి 2000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు అనంతరం కుటుంబ సభ్యులను సత్కరించి, అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... ఇంటి పెద్దను కోల్పోయిన కోల్పోయిన విషాదంలో కూడా నేత్రాలు దానం చేసి ఇద్దరికీ చూపును ప్రసాదించిన మృతుని కుమారుడు ఓంకార్ కూతురు చండీశ్వరి పలువురికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అన్ని దానల్లోకెల్ల నేత్రదానం మహా పుణ్యకార్యం అని వివరించారు. . ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ సదాశయ బాధ్యులు యోగా బాలన్న, వీరారెడ్డి, రవి, మహేందర్ రెడ్డి, బంధుమిత్రులు పాల్గొన్నారు. నేత్రదాత కుటుంబ సభ్యులను కమాన్పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, లైన్స్ క్లబ్ సభ్యులు లయన్ జబ్బర్ ర్ ఖాన్ సాయి శంకర్ మాటేటి కుమార్ జాతీయ కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, సలహాదారులు చంద్రమౌళి, మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత , అభినందించారు

## కౌశిక్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన

# వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**చురకలు విలేఖరి వీణవంక అక్టోబర్ 14 :** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై అనుచిత వాక్యాలు చేస్తూ వారి వ్యక్తిగత ప్రతిష్ట దిగదర్చే విధంగా మాట్లాడిన, వాట్సప్ గ్రూపులో వీడియోలు ఫార్వర్డ్ చేసిన వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని మంగళవారం బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్ల పెల్లి మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించే లేదని హెచ్చరించారు. ఇకపై పాడి కౌశిక్ రెడ్డి పై వారి కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు, వీడియోలు ఫార్వార్డ్ చేసినట్లయితే ఊరుకునేలేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నీల కుమారస్వామి, మాజీ ఉప సర్పంచ్ వోరెం భానుచందర్, రాయిశెట్టి సంపత్, ఎండి యాసిన్, వోరం క్రాంతి, గేల్లు కుమార్, రెడ్డి రాజుల బిక్షపతి, దాసారపు కృష్ణ చైతన్య, గొడుగు రాజు, నీల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ముకాస మండల అధ్యక్షుని పెళ్లిరోజు వేడుకలు

**-పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య,, ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కూరగాయల కొమురయ్య**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 14 :** ఎల్లారెడ్డిపేట మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు నంది కిషన్ పెళ్లిరోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర మునూరుకాపు పటేల్ సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి శంకర్,వర్కింగ్ ప్రెసిడెంట్ కూరగాయల కొమురయ్యలు నంది కిషన్‌ను శాలువాలు కప్పి కేక్ కట్ చేసి తినిపించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు,నిండు నూరేళ్లు మరెన్నో పెళ్లి రోజులు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు,అదేవిధంగా జన్మదినోత్సవం సందర్భంగా జిల్లా మున్నూరు కాపు సంఘం ప్రతినిధి ఇప్పపూల లక్ష్మణ్‌కు భూమి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాలు కప్పి కేక్ కట్ చేసి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి నిండు నూరేళ్లు మరెన్నో జన్మదినోత్సవాలు జరుపుకోవాలని వారు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కొనరావుపేట ఏఎం సి చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య జిల్లా మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు పోశెట్టి,అజయ్ తిరుపతి,అగ్గి రాములు,బండారి బాల్రెడ్డి తడకల దేవరాజు,రాజు,మల్లయ్య తదితరులు ఈ సందర్భంగా వారికి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

## కుమారుడు పట్టించుకోవడం లేదు.. న్యాయం చేయండి మహాప్రభో ..

**-హుజురాబాద్ పోలీసులను ఆశ్రయించిన వృద్ధ దంపతులు**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 14 :** నవ మాసాలు మోసి కానీ పెంచి పెద్ద చేసిన కొడుకు వృద్ధాప్యంలో పట్టించుకోకపోవడంతో ఆ వృద్ధ దంపతులు పోలీసులను ఆశ్రయించి తమ గోడును వెల్లబోసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇప్పల్ నర్సింగాపూర్ కు చెందిన గుర్రాల రాజిరెడ్డి (70) ప్రమీల దంపతులకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. వారికి వివాహాలు జరిపించారు. తమకున్న ఆరు ఎకరాల భూమిని పదేళ్ల క్రితమే కొడుకు గుర్రాల మహేందర్ రెడ్డికి రిజిస్ట్రేషన్ చేశారు. భూమి రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత కొద్ది రోజులు తల్లిదండ్రులను బాగానే చూసుకున్న కొడుకు, కోడలు... ఆ తర్వాత పట్టించుకోవడం మానేశారు. ప్రస్తుతం నెలకు వస్తున్న రూ. 2000 పింఛన్ తోనే కాలం వెళ్లదీస్తున్నామని ఆ వృద్ధ దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. వయసు మీద పడటంతో ఆరోగ్యం కూడా సహకరించడం లేదని, వంట చేసుకునే శక్తి కూడా లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఆసుపత్రికి తీసుకువెళ్లమని అడిగితే, కనీసం స్పందించకపోగా, వేధింపులకు గురిచేస్తూ, బూతులు తిడుతున్నారని వారు కన్నీరుమున్నీరయ్యారు. తమ కొడుకు, కోడలిని పిలిపించి, తమ బాగోగులు చూసుకునేలా చర్యలు తీసుకోవాలని పోలీసులను వేడుకున్నారు. ఈ విషయంలో సిఐ కరుణాకర్ స్పందిస్తూ వృద్ధ దంపతుల కుమారున్ని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని, వారికి భరోసా కల్పించి వారిని పోషించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. వృద్ధ తల్లిదండ్రులను పట్టించుకోని కుటుంబ సభ్యులపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

# వరి పొలాలను పర్యవేక్షించిన ఏఈఓ నరేష్ కుమార్

**-దోమ కాటు ముప్పుపై రైతులకు కీలక సూచనలు**



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, అక్టోబర్ 14 :** కోరుట్ల పట్టణ పరిధిలోని ఏకిన్‌పూర్ గ్రామంలో వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈఓ) నరేష్ కుమార్ వరి పొలాలను సందర్శించి రైతులకు విలువైన సూచనలు చేశారు.ఇటీవలి వాతావరణ మార్పుల కారణంగా వరి పంటల్లో దోమ కాటు ముప్పు పెరుగుతోందని ఆయన హెచ్చరించారు.అధిక ఉష్ణోగ్రతలు,ఉక్కపోతతో కూడిన మేఘావృత వాతావరణం దోమల పెరుగుదలకు అనుకూలంగా మారిందని తెలిపారు. రైతులు ప్రతిరోజూ తమ పొలాలను నిశితంగా పరిశీలిస్తూ,దోమల ప్రభావం గమనించిన వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఏఈఓ నరేష్ కుమార్ యువ రైతు కాశిరెడ్డి వెంకట్ రెడ్డి పొలాన్ని ప్రత్యేకంగా పరిశీలించారు. ఆ పొలంలో దోమల ఉధృతి ఆందోళన కరంగా ఉన్నట్లు గుర్తించి,సిఫార్సు చేసిన పురుగు మందులు ఎస్పెట్, ఎథిప్రోల్, పైమెట్రోజైన్, ఇమిడాక్లోప్రిడ్ లేదా డైనోటెఫురాన్‌ను సరైన మోతాదు లో,సరైన పద్ధతిలో పిచికారీ చేయాలని సూచించారు.ఇలా చర్యలు తీసుకుంటే వరి పంటను దోమల బారి నుండి సమర్థవంతంగా కాపాడుకోవచ్చని నరేష్ కుమార్ వివరించారు.

# గోదావరిఖనిలో ఆధునిక వాణిజ్య వ్యాపార కేంద్రం

**-రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాగూర్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 14 :** గోదావరిఖనిలో ఆధునిక వాణిజ్య వ్యాపార కేంద్రంతో వ్యాపారుల కు ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ అన్నారు.గోదావరిఖని పట్టణాన్ని వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి చేసేందుకే 27 కోట్ల రూపాయల నిధులతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పనులు చేపడుతున్నట్లు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ తెలిపారు. మంగళవారం సాయంత్రం గోదావరిఖని పట్టణంలోని ప్రధాన చౌరస్తా ఏరియాలో చేపడుతున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పనులను రామగుండం ఎమ్మెల్యే పరిశీలించారు. కొనసాగుతున్న షాపింగ్ కాంప్లెక్స్ ల పనులను ఆయన పర్యవేక్షించారు. సింగరేణి సంస్థ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులపురోగతిని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పనులు వేగంగా జరగాలన్నారు. అదేవిధంగా పనుల నాణ్యతలో ఎలాంటి అవకతవ కలకు ఆస్కారం లేకుండా పనులు చేపట్టాలని అన్నారు. నాణ్యతలో లోపం వస్తే ఊరుకునేది లేదన్నారు. అభివృద్ధి పనుల్లో పూర్తిస్థాయిలో పారదర్శకత పాటించాలన్నారు.గోదావరిఖని పట్టణ ప్రజలకు ఆధునిక వాణిజ్య సదుపా యాలు కల్పించడమే ఈ షాపింగ్ కాంప్లెక్స్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అనుకున్న మేరకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పనులు పూర్తి దశకు చేరుకున్నాక ఇక్కడ జరిగే విస్తరణ అభివృద్ధితో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా ఎక్కువగానే లభించే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే మక్కాన్సింగ్ స్పష్టం చేశారు. అలాగే నగరంలో డిజైన్ చేసిన విధంగా రోడ్డు విస్తరణ,షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణం, అభివృద్ధి పనులతో గోదావరిఖని ముఖచిత్రం మారిపోతుందని ఈ ప్రాంతం ప్రధాన నగరాలకు దీటుగా సుందరంగా కనిపిస్తోందని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వివరించారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు అందించడమే మా ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే మక్కాన్సింగ్ తెలిపారు. సింగరేణి, మున్సిపల్ అధికారులతో సమన్వయం కలిగిన విధంగా ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట సింగరేణి జీఎం డి లలిత్ కుమార్, నాయకులు మహంకాళి స్వామి, సింగరేణి, మున్సిపల్ శాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.

# పోషకాహారమే కీలకం

**-హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే సమ్మయ్య**

**-హుజురాబాద్‌లో పోషణ మాసోత్సవం**




**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 14 :** పోషకాహారం దేశ అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తుందని హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్ కే సమ్మయ్య అన్నారు.స్థానిక పట్టణంలోని ప్రభుత్వ హైస్కూలు మైదానంలో మంగళవారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసం నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారిని సరస్వతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పోషక ఆహారం దేశ ప్రజల జీవన ప్రమాణా లను చూపెడుతుందని అన్నారు. కాలానుగుణంగా ప్రభుత్వ కార్యక్రమాలు సమాజంలో మార్పును తీసుకువచ్చా యని తెలిపారు.30ఏళ్ల కింద చాలా మంది నిరుపేద పిల్లలు పోషకాహారానికి దూరంగా ఉండేవారని, అలాగే మహిళలు కూడా పోషకాహారం అందక శారీరక దృఢత్వాన్ని కోల్పోయేవారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి పోషకాహారం అందాలని తద్వారా ఆరోగ్య సమాజం ఏర్పడుతుందని ఆకాంక్షించారు. ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా పిల్లలకు మహిళలకు పోషకాహారం అందిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాలల పిల్లలు హాజరయ్యారు. విద్యార్థులకు ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో రమేష్ బాబు, ఎసిపి మాధవి, సిడిపిఓ సుగుణ,ఏ సి డి పి ఓ ప్రవల్లిక, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నారాయణ రెడ్డి, డాక్టర్ మౌనిక అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పాన్ షాప్‌లో దొంగతనంపై కేసు నమోదు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆక్టోబర్ 14 :** ఎల్లారెడ్డి పేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ ఖరీఫ్ తండ్రి అక్బర్ కులం ముస్లిం అను అతను గొల్లపల్లిలోని గాంధీ విగ్రహం దగ్గర పాన్ షాప్ నడుపుకొని జీవిస్తున్నారని ఇట్టి క్రమంలో నిన్న అనగా తేదీ 13 10 20 25 రోజున రాత్రి పది గంటలకు తన పాన్ షాప్ కు తాళం వేసి ఇంటికి వెళ్లి బల్లి ఈరోజు ఉదయం ఏడు గంటలకు పాన్ షాప్ వద్దకు వచ్చి చూసేసరికి చూసే సరికి,తాను నిన్న వేసిన పాన్ షాప్ తాళం పగలగొట్టి ఉండగా అందులో సుమారు పదివేల రూపాయల విలువగల సిగరెట్స్ పెట్టెలు కనిపించలేదని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎల్లారెడ్డిపేట తెలపడం జరిగింది.

## దరఖాస్తులకు ఆహ్వానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 14 :** నైపుణ్యాభివృద్ధి కోర్సుల శిక్షకురాలిగా పనిచేయడానికి మహిళల నుండి దరఖాస్తుల ఆహ్వానం పలుకుతున్నట్లు పర్సనల్ విభాగ పతి సుదర్శనం ఒక ప్రకటనలో కోరారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సింగరేణి సేవా సమితి అధ్వర్యంలో నిర్వహించనున్న డిటిపి (కంప్యూటర్), స్పోకెన్ ఇంగ్లీష్, జూట్ బ్యాగ్స్ తయారీ మొదలగు నైపుణ్యాభివృద్ధి కోర్సుల శిక్షకురాలుగా పనిచేయడానికి ఆసక్తి, అర్హత, అనుభవం గల సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలు, పరిసర గ్రామాల మహిళల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.దరఖాస్తుతో పాటు సంబంధిత విభాగంలో అనుభవ ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డ్, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు జతచేసి రామగుండం-3 ఏరియా జీ.ఎం.కార్యాలయంలోని పర్సనల్ విభాగం నందు తేది: 21-10-2025. సాయంత్రం 5 గంటల లోపు అందజేయాలని కోరారు. ఇతర వివరాలకై ఏరియా పర్సనల్ విభాగం నందు సంప్రదించాలని తెలిపారు.

## విలేజ్ పోలీస్ అధికారులు కేటాయించిన గ్రామలలో విధిగా పర్యటించాలి

**-గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌ను**

**ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆక్టోబర్ 14 :** గంభీరావుపేట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలు,స్టేషన్ రికార్డ్స్ పరిశీలించి, పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేసి పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు,శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకొని,ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని అధికారులకు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని అన్నారు.విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాల్లో తరచు పర్యటిస్తు ప్రజలలో తస్సబంధాలు మెరుగు పర్చుకుంటు గ్రామస్థాయిలో ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని ఆదేశించారు.పెట్రోలింగ్ సమయంలో రౌడి షీటర్స్ లని తనిఖీ చేయాలని,ప్రతి రోజు స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని, సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు.ఎస్పీ వెంట సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ అనిల్ ,సిబ్బంది ఉన్నారు.

# ఎన్నికలు జరిగేనా లేదా! ఆశావహుల్లో అంతర్మథనం!!




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, అక్టోబర్ 14 :** రెండేళ్ల తర్వాత ఎట్టకేలకు స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం ఒకే చెప్పడంతో ఎన్నికల కమీషన్ షెడ్యూల్ తోపాటు నోటిఫికేషన్ ను ప్రకటించినప్పటికి, బీసీ 42 శాతం రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం చేసిన ప్రత్యేక జిఓ 9 పై హై కోర్టు స్టే విధించడంతో ఎన్నికలకు బ్రేక్ పడిన విషయం తెలిసిందే,దీనితో రెండేళ్లుగా స్థానిక ఎన్నికల్లో పోటీకోసం ఎదురుచూస్తున్న ఆశావహుల్లో అతర్మథనం మొదలయ్యింది. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల పదవీకాలం ముగిసిన నుండి అప్పుడో, ఇప్పుడో ఎన్నికలు వస్తాయని పోటీచేసేందుకు ఆసక్తితో ఉన్న ఆశావహులు ప్రజలతో మమేకమై ఓట్లు రాబట్టుకోవడానికి నానా రకాల ఇబ్బందులు పడుతూ రెండేళ్లుగా ఎంతోకొంత డబ్బులు ఖర్చు చేసుకొంటుండగా చివరికిఎన్నిక ల నోటిఫికేషన్ రావడంతో పోటీకి సిద్దమయ్యే క్రమంలో కోర్టుస్టేతో ఎన్నికల ప్రక్రియకు బ్రేక్ పడి ఆశావహులు నిరుత్సాహానికి లోన య్యారు.హై కోర్టు కేవలం జిఓ 9 పైనే స్టే విధించి ఎన్నికలు పాతరిజర్వేషన్ ప్రకారం జరుపు కొనుటకు ఎలాంటి అభ్యంతరం తెలుపనప్పటికి,ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల తోనే ఎన్నికలు జరుపుతామని చెప్పి హై కోర్టు స్టే పై సుప్రీం కోర్టుకు వెళ్లేందుకు నిర్ణయం తీసుకొంది.50శాతం రిజర్వే షన్లుమించకూ డదని లోగడ కోర్టు ఇచ్చినతీర్పు ననుసరించి చట్టబద్ధత లేకుండ బీసీలకు 42శాతం రిజర్వేషన్ కోసం ప్రభుత్వం చేసిన ప్రత్యేక జిఓ ను సుప్రీంకోర్టు సమర్ధించక పోవచ్చు ననే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. న్యాయసలహా లు తీసుకొని ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్ళినప్పటికి ప్రభుత్వా నికి అనుకూలంగా తీర్పువచ్చే పరిస్థితిపై పలురకాల చర్చలు కొనసాగుతున్నాయి.మరోపక్క బీసీ సంఘాలన్ని ఒక్కటై 42 శాతం రిజర్వేషన్ల సాధనకోసం ఉద్యమాన్ని ఉధృతం చేసేందు కు పూనుకొన్నాయి.దీనితోపాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు జరిపితే బీసీసంఘాల నుండి ప్రభుత్వానికి ఇబ్బందులు తప్పవు. ఇప్పటికే ఎన్నికలు జరిగే స్థానాలకు రిజర్వేషన్లు ప్రకటించి నోటిఫికేషన్ ఇవ్వడం తో పాత పద్దతిలోఎన్నికలకు పోతే తిరిగి రిజర్వేషన్ల స్థానాలు మారే అవకాశం ఉంటుంది. దీని తో ఆశావహుల్లో గందరగోళ పరిస్థితి నెలకొననుంది. స్థానిక ఎన్నికల వ్యవహారం రిజర్వేషన్ పెంపు కారణంగా కోర్టులచుట్టూ తిరుగుతూఆలస్యంఅవుతుంటేరెండేళ్లుగా గ్రామాల్లో ప్రజా ప్రతి నిధులు లేక,ప్రభుత్వ నిధులు రాక అభివృద్ధి అటకెక్కి,కనీస మౌలిక సదుపాయలు కరువై ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల చేత చట్టసభకు ఎన్నుకోబడిన ప్రజాప్రతి నిధులు రాజకీయాలు పక్కనపెట్టి ప్రజాసమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేయాల్సింది పోయి ఒకరినొకరు విమర్శించు కొంటూ తమ,తమ రాజకీయ లబ్ది కోసం పాకులాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుండడం విచారకరం.ఇప్పటికైనా తమ స్వార్థ రాజకీయాలు పక్కనపెట్టి బీసీ రిజర్వేషన్ల పెంపు విషయం పై ప్రభుత్వంతోపాటువివిధరాజ కీయ పార్టీలకుసంబందించిన ప్రజాప్రతినిధులు సమైఖ్యంగా సమాలోచనలు చేసిన్యాయపర మైన చిక్కులు తొలగించివెంటనే స్థానిక ఎన్నికలుజరిగేలాచర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఎప్పుడో జరగాల్సిన ఎన్నికలు రెండేళ్ల తర్వాత కూడ కోర్టు వ్యవహారాలతో ఆలస్యం చేస్తే ప్రజల్లో ఆగ్రహ బావజాలం పెళ్ళుబికే ప్రమాదం ఉంది.

# రొట్టె బాలకిష్టయ్య సేవలు చిరస్మరణీయాలు

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**

విశ్రాంత విద్యాధికారి రొట్టె బాలకిష్టయ్య చేసిన విద్యారంగ సేవలు చిరస్మరణీయాలని తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘము నేతలు అన్నారు.సోమవారం తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘము ధర్మపురి మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన సమావేశములో అధ్యక్షులు కొరిడే శంకర్ గారి అధ్యక్షతన, కార్యదర్శి ఇంధారపు బందయ్య నిర్వహణలో సమావేశమై, విశ్రాంత విద్యాశాఖాధికారి, తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘము ధర్మపురి మండల శాఖ పూర్వ కార్యదర్శి కీ.శ. శ్రీ రొట్టె బాలకిష్టయ్య మరణం తీరని ఆవేదన వ్యక్తం చేశారు.రొట్టె బాల కిష్టయ్య వృష నామ సంవత్సర పుష్య శుక్ల పక్ష షష్టి (23-12-1941, మంగళ వారం) నాడు పురాణ ప్రవచన పాండిత్యంలో ప్రసిద్ధి గాంచిన రొట్టె చంద్రశేఖర శాస్త్రి, యమునమ్మ దంపతులకు కనిష్ఠ పుత్రునిగా జన్మించారని, చిన్న వయసులోనే వినయశీలత, క్రమశిక్షణ, కర్తవ్య నిష్ఠలను ఆచరణలో చూపిన ఆయన, ఆ లక్షణాలతోనే ఉద్యోగ జీవితంలోనూ గుర్తింపు పొందారన్నారు.బాలకిష్టయ్య తొలి నియామకంగా ఆనాటి ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని విద్యాశాఖలో విధులు ప్రారంభించారని, అనంతరం కరీంనగర్ జిల్లాకు బదిలీ కాగా, జగిత్యాలలోని పురాతనోన్నత పాఠశాల లో కొంతకాలం అంకితభావంతో సేవలందించారన్నారు.ఆయన కృషి,



కార్యదక్షతను గుర్తించిన అధికారులు ఆయనను జిల్లా విద్యాశాఖ కార్యాల యానికి బదిలీ చేశారని, అక్కడి నుంచీ పదోన్నతుల మార్గంలో అదిలాబాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి, ఆపై వరంగల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకుల కార్యాలయానికి, తరువాత కాకినాడ ప్రాంతీయ కార్యాలయానికి బదిలీ అయ్యారని వివరించారు. సహాయ సంచాలకులుగా కృషి చేసి తిరిగి వరంగల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకుల కార్యాలయానికి బదిలీ అయ్యి, 31-12-1999 న పదవీ విరమణ చేశారన్నారు.ఉద్యోగ జీవన మంతా ఆయన సన్మార్గం, సేవాభావం, సహచరుల పట్ల సహకార దృక్పథంతో నిండి ఉండేదని, సేవా నియమాలపై లోతైన అవగాహన కలిగి, అనేకమంది ఉద్యోగులకు సలహా, మార్గదర్శకత్వం, సహాయ సహకారాలు అందించారు. కొంతమందికి ఉద్యోగావకాశాలు దక్కేలా చేయూతనిచ్చారని, అందువల్ల ఆయన సహచరులందరి అభిమానాన్ని చూరగొన్నారన్నారు.కుటుంబ పరంగా ఆయన ఒక పుత్రుడు, ఒక పుత్రికలను సద్గుణవంతులుగా తీర్చిదిద్దారని, పిల్లల విద్యాభ్యాసం,అభివృద్ధి పట్ల అపారమైన శ్రద్ధ కనబరచి వారిని ఉత్తమ స్థితిలో నిలిపారు. అయితే సహధర్మచారిణి వియోగం ఆయనకు తీవ్ర మానసిక దుఃఖాన్ని కలిగించిందని,వయోభారం తో పాటు ఆ దుఃఖం కూడా ఆయన ఆరోగ్యంపై ప్రభావం చూపిందని, కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడిన ఆయన 06-10-2025 సోమవారం నాడు ఈ లోకాన్ని విడిచిపెట్టి శ్రీ నృసింహునిలో ఐక్యమయ్యారని వివరించారు.తన జీవితానంత్య దశలో కుటుంబ సభ్యులందరూ విశేషమైన సేవలు అందించడం ప్రశంసనీయమైనదని, ఆయన సేవా నిబద్ధత, సహృదయత, సత్సంగత మన సంఘానికి ఆదర్శప్రాయమైనవిన్నారు. 2006 నుండి 2014 వరకు మూడు పర్యాయ ములు రిటైర్డ్ సంఘ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించి సంఘానికి విశేష సేవలు అందించారు. ఆయన మరణం మన సంఘానికి తీరనిలోటన్నారు. రొట్టె బాలకిష్టయ్యకు శ్రీ నృసింహసాన్నిధ్యం కలగాలని, ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని మనసారా ఆ లోకపాలుడు నారసింహుని మన సంఘం తరపున ప్రార్థిస్తు మన్నారు.



## త్వరలోనే రేషన్ డీలర్ల

# కమిషన్లు పడేవిధంగా చూస్తాం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 14 :** త్వరలోనే రేషన్ డీలర్ల కమిషన్లు పడేలా చూస్తామని వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. తెలంగాణ రేషన్ డీలర్ల కమిషన్ల బకాయి విడుదల కోసం రాష్ట్రడీలర్ల సంఘం బత్తుల రమేష్ సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్రను కలిసి డబ్బుల గురించి అడగడం జరిగింది. త్వరలోనే డబ్బులు పడతాయని స్టీఫెన్ రవీంద్ర వారికి తెలిపారు. దీనిపై తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర భారీ నేటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డిని మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కను బిజెపి ఎంపీ రఘునందన్ రావులను కలిశారు. రేషన్ డీలర్ల సమస్యలపై గౌరవ వేతనం 5000 మరియు క్వింటాల్కి కమిషన్ 300 రూపాయలకు పెంచవలసిందిగా కేంద్ర ప్రభుత్వ కోరారు. కమిషన్ డబ్బులు విడుదల చేయని పక్షంలో తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేష్ పేర్కొన్నారు. వీరి వెంట తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ గౌడ ములుగు జిల్లా అధ్యక్షుడు రవి రంగారెడ్డి జిల్లా డీలర్లు విజయ్ సూర్య భాను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

